RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఫిబ్రవరి : 23 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 41



2లో

## అట్టహాసంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

### మాజీ ఎమ్మెల్యే స్థానికొమ్ము

# విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

- పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా, మాజీ ఎమ్మెల్యే ఉడుముల



2 లో

## ఎంపీపీ పదవికి రాజీనామా చేసిన పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి

### - ఫలించిన ఎమ్మెల్యే అన్నా వ్యూహం



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ఎంపీపీ పదవికి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి రాజీనామా చేశారు. గురువారం ఈ మేరకు ఆమె జెడ్పీ సీఈవో కు తన రాజీనామా లేఖను పంపించారు. అనారోగ్య కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామా లేఖను జడ్పీ సీఈవో ఆమోదించినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా ఎంపీపీ రాజీనామా వ్యవహారం రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. గతంలో కొన్ని ఒప్పందాలు చేసుకున్నా, అవి అమలు చేయక పోవడం వల్ల ఎంపీపీ రాజీనామా వ్యవహారం పెద్ద సమస్య గా మారింది. ప్రస్తుతం మార్కాపురం నియోజక వర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు,

2 లో

# వెలుగొండ ప్రాజెక్టు తోనే పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం

### - యోగానంద నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
### - వైపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి

అగ్ని న్యూస్, పెద్దారవీడు: పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే తప్పనిసరిగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు తోనే సాధ్యం అని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలోనే ప్రాజెక్టు ప్రారంభిస్తారని వైపాలెం వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని తోకపల్లి గ్రామంలో శ్రీ యోగానంద నరసింహ స్వామి పుట్ట తిరుణాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద నుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించిన అనంతరం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాట కచేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించటమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. పేదల పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పేదల కోసమే వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. మంచి జరిగితేనే ఓట్లు వెయ్యమని అడిగిన దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల కల నెరవేరబోతుందని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ తేదీ ఖరారు అయిందన్నారు. ఈనెల చివర్లో లేకపోతే వచ్చే మొదటి

2లో





2లో

## పొంగి పొర్లుతున్న మురికి కాలువలు

- ప్రధాన రహదారి పై మురుగు నీరు
- నూతన కమీషనర్ దృష్టి సారిస్తారా?







అగ్ని న్యూస్,పొదిలి: ఆర్టిసి బస్టాండ్ వద్ద ప్రధాన మురుగు కాలువ బ్లాక్ అయి మురుగు నీరు రోడ్డుమీద కు ప్రవహిస్తుంది.మురుగునీరు ప్రవాహం ఆర్టిసి బస్టాండ్ వద్ద నుంచి పాత బస్టాండ్ వరకు వస్తుంది.రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తుండటంతో భరించలేని విధంగా దుర్గంధం వస్తుందని ప్రజలు,పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నూతనంగా వచ్చిన కమీషనర్ పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు పలు సామాజిక మాధ్యమాల్లో భారీ ప్రచారం చేస్తున్నా ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతుంటే దృష్టి పెడతారా... పెట్టరా వేచి చూడాల్సిందే.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురుగు నీరు ఎక్కడ ఆగి పోతుందనేది తెలుసుకొని ప్రజలను దుర్గంధం నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సుబ్బమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేసిన మన్నే



అగ్ని న్యూస్, త్రిపురాంతకం:మండలంలోని ఎండూరివారిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ డా మన్నే రవీంద్ర, గుప్త వెంకట సుబ్బమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈయన వెంట త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఉట్ల సీతారామయ్య, రైతు నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, మద్రివేముల గ్రామ మాజీ సర్పంచ్ రావూరి సుబ్బారావు, గుప్త మూర్తియ్యా,పెదన్న యాదవ్, కొర్రపోలు సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

అగ్ని న్యూస్, మార్కాపురం: రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారిపై దండయాత్ర చేసి వీర మరణం పొందిన ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు, ధీరుడు రెడ్ల ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఎపిఐఐసి చైర్మన్ జంకె వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జంకె మాట్లాడుతూ బ్రిటీష్ వారికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ శిఖరం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు. రెడ్డి సంక్షేమ సేవాసంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం దర్మకర్త డాక్టర్ చప్పిల్లి కనకదుర్గ, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, మాజీ ఎయంసీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, డివి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, రెడ్డి సంఘం సభ్యులు మార్కాపురం టౌన్ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి ,మార్కాపురం మండల అధ్యక్షులు కుందూరు రమణారెడ్డి గౌరవ అధ్యక్షులు వెన్న వెంకట్ రెడ్డి, టౌన్ కార్యదర్శి బట్టగిరిశివారెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, కందుల లక్ష్మీ రెడ్డి ,రావి చెంచిరెడ్డి, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి ,గోగిరెడ్డి నారాయణరెడ్డి ,బత్తుల వెంకటరెడ్డి ,కొమ్మిరెడ్డి రామకృష్ణారెడ్డి, చదలవాడ రామిరెడ్డి ,గొల్లమారి కాశిరెడ్డి, దండా వెంకటరెడ్డి, కందుల బలరాం రెడ్డి, కుందూరు మల్లారెడ్డి ,ఆర్వి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పదవికి రాజీనామా చేసిన పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి

చొరవతో ఎంపీపీ ఎట్టకేలకు రాజీనామా కు సమ్మతించింది. దీంతో తిప్పాయపాలెం ఎంపీటీసీ కి, ఎంపీపీ గా అవకాశం దక్కనుంది. మార్కాపురం మండల రాజకీయాల్లో ఎంపీపీ రాజీనామా వ్యవహారం కొలిక్కి రావడంతో మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు రాజకీయ వ్యూహం పని చేయడంతో పార్టీ అభిమానులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే స్థానికొమ్ము విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్లో దర్శి మాజీ శాసన సభ్యులు స్వర్గీయ డాక్టర్ సానికొమ్ము పిచ్చిరెడ్డి విగ్రహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు , కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి , స్థానిక నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గోలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, డా విక్టర్, ఎర్రం వెంకటరెడ్డి, జి శ్రీనివాసులు, కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు, తాత సత్యం,పులి గోర్ల శ్రీనివాసులు,ఆవుల వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు తోనే పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం

వారం లో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలు అన్ని ఏకమై వచ్చిన సింహం సింగిల్గానే ఎప్పుడు వస్తుందని ఆయన అన్నారు. మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జరగబోయే ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తుందన్నారు. జన్మభూమి కమిటీలకు అభివృద్ధి సాధ్యం కాదన్నారు.టిడిపి 14 సంవత్సరాలు అధికారంలో ఉండి పేదలకు ఏమి చేయలేదన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన మాటకు కట్టుబడి లేకుండా ఇప్పుడు మోసం మాటలు చెప్పి మళ్ళీ అధికారంలోకి వచ్చి పేదల రక్తం తాగాలని చూస్తున్నారు అని విమర్శించారు. అక్క తమ్ముళ్లు అవ్వ తాతలను అందరూ ఒకసారి గమనించి నీకు మంచి జరుగుతనే ఓట్లు వేయమని అడిగినా నాయకుడు వైఎస్ఆర్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కురుక్షేత్రానికి సిద్ధంగా ఉండి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి. జడ్పిటిసి యే రువ చలమారెడ్డి.స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గంపూడి వెంకటరెడ్డి. సర్పంచులు జిల్లెల మల్లేశ్వరి. అంగిరేకుల ఆదినారాయణ యాదవ్. తోకల ఆవులయ్య యాదవ్.వెన్నా శివకృష్ణారెడ్డి.కో ఆప్షన్ నెంబర్ బుజ్జి. యువజన విభాగ యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్. ఎస్సీ సెల్ నాయకులు పీ గురవయ్య. వల్లెల ఈశ్వర్ రెడ్డి, కాశయ్య. అంకయ్య యాదవ్.సోషల్ మీడియాకన్వీనర్ శోంఠి నాగార్జున రెడ్డి. వైసిపి నాయకులుశొంఠి వెంకటేశ్వర్లు రెడ్డి,జిల్లెల పెరెడ్డి,మేకల లక్ష్మి నారాయణ,నరాల రామచంద్ర యాదవ్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ కి ఘన నివాళులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని లింగారెడ్డి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కె మౌలాలి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె మౌలాలి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గొప్ప పట్టుదల, క్రమశిక్షణ, ధైర్యశాలి అన్నారు. ఈయన బ్రిటిష్ వారి విధానాలను వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు చేపట్టిన మహానీయుడన్నారు. బ్రిటిష్ వారి నిరంకుశ పోకడలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వారితో పోరాడిన మహా ధైర్యశాలి అన్నారు. బ్రిటిష్ వారు భారతీయులను అనేక విధాలుగా అణచివేతకు గురిచేశారన్నారు. అలాంటి సమయంలో వారిని ధైర్యంగా ఎదుర్కొని, ప్రాణ త్యాగాన్ని సహితం లెక్కచేయని వ్యక్తి అని విద్యార్థులకు వివరించారు. నాటి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విధి విధానాలే ప్రస్తుత యువతకు స్ఫూర్తిదాయకం గా మిగలాలన్నారు. విద్యార్థి దశ నుండే అ లాంటి మహానుభావుల యొక్క చరిత్రలు తెలుసుకుని దేశ భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు షేక్, షేక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 32 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి వసంతమ్మ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 32 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు, 32 వ వార్డ్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ తెలుగుదేశం నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# 50 మంది విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ




అగ్ని న్యూస్, గిద్దలూరు: యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో గిద్దలూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్ బాలికల కళాశాలలో ఇంటర్ విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. 50 మంది విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్స్ తదితర విద్యా సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ చిన్నతనంలోనే సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమని విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యా యులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ అర్ధం చేసుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని సూచించారు. మార్చి ఒకటి నుంచి జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యయేతర సిబ్బంది, యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేణు గోపాల్, సభ్యులు రత్నం శ్రీనివాసులు, నాయబ్ ,నాగరాజు, సిద్దయ్య, సుభాని పాల్గొన్నారు.

# అడవి పుత్రులకు జీవనోపాధి చూపాలి

**- బీజేపీ నాయకుల డిమాండ్**



అగ్ని న్యూస్, గిద్దలూరు: ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని అడవి పుత్రుల జీవనోపాధి కి శాశ్వత పరిష్కారం కోసం దిగువ మెట్ట డి ఆర్ ఓ వంశీ కృష్ణను గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో గిద్దలూరు ఫారెస్ట్ ఆఫీస్ నందు కలిసి వారికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు,గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు రమణ పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రామచంద్రపురంలో భవిషత్ గ్యారంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం: కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం మండలం లో రామచంద్రపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామాలలో డ్రైనేజీలు లేవని, గ్రామంలో సిమెంట్ రోడ్లు అవసరమని , గ్రామానికి వాటర్ టాంక్ అవసరమని ఈ సమస్యలను వైసీపీ ప్రభుత్వం పరిష్కరించ లేకపోయిందని విమర్శించారు. అనంతరం విఘ్నేష్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో తప్పక డ్రైనేజీ సమస్యను, రోడ్ల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, తిరుమల రెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామంలోని తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు
.

## రాజ్యసభ సభ్యులు వైవీ ని కలిసిన చిర్లంచర్ల



అగ్ని న్యూస్, మార్కాపురం: రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డిని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ గురువారం తిరుమలలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యునిగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని చిర్లంచర్ల కోరారు.

# ఎరిక్షన్ బాబు వద్దు..!



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం:తెలుగుదేశం పార్టీలో గ్రూపులమధ్య మాటల యుద్ధాలుపరాకాష్టకు చేరాయి గతంలో ఒక వర్గంనియోజకవర్గ తెలుగుదేశం పెద్దగా ఉన్నరవీంద్రను తీవ్రంగా దుర్భాషలాడటంతోప్రస్తుతం నియోజకవర్గంలో గ్రూపులు ఉన్నాయని తేటతెల్లమైంది. గత కొన్ని రోజుల క్రితం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి ఆంజనేయులు నివాస గృహంలో జరిగిన సమావేశంలో హాజరైన ప్రతిఒక్కరు ఎరిక్షన్ బాబు మాకు వద్దు ఆయన వల్ల పూర్తిగా పార్టీ భ్రష్టు పట్టిందంటూ ఆరోపించారు. ఇప్పుడు కొత్తగా యర్రగొండపాలెంనియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించినప్పటి నుంచి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ కులాలను దూరంపెడుతూ అగ్రకులనాయకుల మాట ప్రకారం గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ బీసీ నాయకులు ఎరిక్షన్ బాబుపై మండిపడుతున్నారు. నియోజక వర్గంలో తెదేపాగెలుపు అందని ద్రాక్ష గా మారిన కూడా ప్రస్తుతం పార్టీ సమృద్ధిగా ఉందనే తరుణం లో ఎరిక్షన్ బాబు పనితీరు వలన తిరిగి ఓటమి చెందే అవకాశం ఉందని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బరిలో నిలిచిన ప్రతిసారి ఓటమి చెందుతుందనే లెక్కలు ఉన్నా,ఎంతో నమ్మకంతో ఎరిక్షన్ బాబును నాడు అందరం ప్రతిపాదించామని వారు తెలియజేశారు. సమావేశంలో బాదరయ్య, పిచ్చయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.





## క్యూ ఆర్ కోడ్ ద్వారా విరాళాలు

అగ్ని న్యూస్,మార్కాపురం: సమాజ శ్రేయస్సు కొరకు, రాష్ట్ర భవిష్యత్తు కొరకు ప్రజా సంక్షేమం కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందనీ మార్కాపురం నియోజవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ తెలిపారు. అలాంటి సహృదయం కలిగిన ప్రజా నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కొరకు ఆయన చే స్థాపించిన జనసేన పార్టీ కొరకు మనం ఎంత చేసినా తక్కువేననికొంతకాలంగా జనసేన పార్టీ కోసం నా సేన కోసం – నా వంతు అనే కార్యక్రమాన్ని ఇంచార్జి ఇమ్మడి కాశీ నాథ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు అవుల వెంకట్, వీరిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజవర్గ కార్యాలయంలో పార్టీకి విరాళాలు క్యూ ఆర్ కోడ్ ద్వారా పంపించడం జరిగింది. అలాగే కార్యకర్తల మంత్లీ కాంట్రిబ్యూటర్స్ గురించి వివరించి భవిష్యత్ లో మరింత సహాయం అందించడంలో కృషి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీ రామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి నూనె వెంకట సురేష్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు ఆవుల వెంకట్ , వీరిశెట్టి శ్రీనివాసులు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, సూరేపల్లి గ్రామ అధ్యక్షులు గుండెబొమ్ము శ్రీనివాసులు, జనసేన నాయకులు యాదగిరి శివ, తోట కాశీ రామ్, పగడాల ఆదినారాయణ తిరుపతయ్య, బెల్లంకొండ రామకృష్ణ, శిరిగిరి మోహన్, మట్టం శ్రీను, ఖాజా వలి, శ్రీకాంత్, కిషోర్,చలపతి, ఫణి, శిరిగిరి సాయి, శిరిగిరి ఆదిత్య మరియు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్నా తో భేటీ అయిన ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్, మార్కాపురం:పట్టణంలోని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి ని వారి నివాసంలో ఎమ్మెల్యే ,మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు .వచ్చే ఎన్నికల్లో తన విజయానికి కృషి చేయాలని కోరారు. అన్నా రాంబాబు వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ షంషీర్ అలి బేగ్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తదితరులున్నారు.







# పొదిలిలో ఎమ్మెల్యే అన్నా విస్తృత పర్యటన



అగ్ని న్యూస్,పొదిలి: గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్న రాంబాబు పొదిలిలో విస్తృతంగా పర్యటించారు.ముందుగా పొదిలి పెద్ద బస్టాండ్ ఆవరణలో పశ్చిమ ప్రాంతంలో పేదల డాక్టర్ గా పేరుందిన దివంగత మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు సానికొమ్ము పిచ్చి రెడ్డి విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పిచ్చిరెడ్డి విగ్రహా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పొదిలిలోని అమ్మవారి శాల వీధి, తాలూకా ఆఫీస్ వీధి మాయాబజార్, సూరే సుబ్బారావు అపార్ట్మెంట్. రథం రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అన్నా రాంబాబు నాయకులతో తిరిగి పలువురిని కలిసి తమను ఆశీర్వదించాలని కోరారు.అదేవిధంగా పలువురు నాయకులు రెడ్డి జేఏసీ డాక్టర్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు,వైసిపి నాయకులు గూడూరి వినోద్ తదితర నాయకుల గృహాలకువెళ్లి వారిని ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు.వారి వెంట వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,ఎంపీపీల సంఘం జిల్లాఅధ్యక్షులు వాకా వెంకటరెడ్డి,వైసీపీ జిల్లా నాయకులు గొలమారి చెన్నారెడ్డిలు ఉన్నారు.





ఓం నమఃశివాయ
శ్రీ పట్టాభిరామస్వామి వారి దేవస్థానం
చింతల గ్రామం, దోర్నాల మండలం
శ్రీశైలం పాదయాత్ర చేయు స్వాములకు
అన్నదాన కార్యక్రమం
తేది : 29-02-2024 నుండి 08-03-2024 వరకు
గురువారం
శుక్రవారం
స్థలం : చింతల,తుమ్మలబైలు,ఆంజనేయస్వామి గుడి
శివదీక్ష సేవా సంఘం - మార్కాపురం
సెల్ : 9347311939, 9985288499
కీ॥శే॥పోలెబోయిన ఏడుకొండలు
కీ॥శే॥ పసుపులేటి మల్లికార్జున (శంకుస్వామి)


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt)
A.P - 523316)
www.kamalaeducation.org

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

60 ఎకరాల విస్తీర్ణంలో

గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే

మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ




08596 - 223005
8790373006

బాలాజి ఇన్ లాడ్జి

A.C. Dining Hall

మార్కాపురం, ప్రకాశంజిల్లా







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)